# పనిమనిషి

-సోమవర్ఝుల నాగేంద్రప్రసాద్

వంటింట్లోనుంచి ధన ధనమంటూ గిన్నెల శబ్దం వినబడుతూండడంతో అసహనంగా అటూ ఇటూ కదులుతూ ఇంక ఉండబట్టలేక బద్ధకంగా నిద్ర లేచాడు గోపాలరావు. వంటింట్లో తన భార్య అనసూయ గిన్నెలు తోముతూ కన్పించడంతో ఆశ్చర్యపోయాడు.

'ఎన్నడూలేంది ఇవాళ ఇంత ఉదయాన్నే అనసూయకు అంట్లు తోమవలసిన అవసరం ఏమొచ్చింది?' అర్థంకాక అదే విషయం అనసూయని అడిగాడు. అసలే పనిమనిషి రాలేదన్న కోపంగా ఉన్న అనసూయ ఆ కోపాన్నంతా గోపాలరావు మీద తీర్చుకుంది.

"మీకేం మీరు మగమహారాజులు. బారెడు పొద్దెక్కినా లేవరు. ఆఫీసు వేళకు మాత్రం కంచంలో ముద్ద కనిపించాలి" అంటూ గయ్‌మంది.

ఉపోద్ఘాతం లేకుండా ఆమె ఎందుకలా మాట్లాడుతోందో గోపాలరావుకు అర్థంకాలేదు. ఈలోపు అక్కడే కూర్చుని ఆమెను అంట్లు తోముకోకుండా అల్లరి చేస్తున్న నాలుగేళ్ల రవికి అనసూయ చేత నాలుగు దెబ్బలుకూడా పడ్డాయి. వాడు ఏడుస్తూ నాన్న దగ్గరికి చేరిపోయాడు. అత్తమీద కోపం దుత్త మీద చూపించడమంటే ఇదే కాబోలు అనుకున్నాడు గోపాలరావు.

అసలే నిద్దర బద్దకం తీరని గోపాలరావుకి మహా చిరాగ్గా ఉంది. అయితే అనసూయ మొహం చూసి ఆమెతో మాట్లాడే ధైర్యం లేక అక్కడినుండి ఏడుస్తున్న రవిని భుజాన వేసుకుని బయటకు నడిచాడు.

అనసూయ కోపానికి కారణం ఏమయి వుంటుందబ్బా? ఆ విషయం గురించే ఆలోచిస్తున్న గోపాలరావుకి మూడురోజుల క్రితం సంగతి గుర్తుకొచ్చి విషయం కొంచెం అర్థం కాసాగింది.

***

ప్రతిరోజూ టైముకొచ్చే పనిమనిషి ఆ రోజు ఒక ఐదునిముషాలు ఆలస్యంగా వచ్చింది. వచ్చి మామూలుగా అలవాటుగా తన పనులు చేసుకుని పోతోంది.

"నీకెన్నిసార్లు చెప్పాలి ఇంత లేటుగా వస్తే నాకు కుదరదని. ఆయనకు ఆఫీసు టైముకి నేను కంచంలో అన్నం వడ్డించకపోతే ఆయన నామీద కోప్పడతారు. రావడమే ఇంత లేటుగా వచ్చావు. ఇంక నువ్వు ఎప్పుడు గిన్నెలు తోమి ఇస్తావు, నేను ఎప్పుడు వంట పూర్తి చేస్తాను. నువ్వు కుక్కరు తోమిస్తేగానీ నాకు అన్నం ఎక్కించడానికి ఉండదని నీకు తెలుసుకదా. తీరా గిన్నెలు తోమి మిగతా పనులు చేయమందామంటే సరిగ్గా ఆయన కంచం దగ్గర కూర్చున్న సమయానికే చీపురు పట్టుకుని తయారై ఆయన మొహంమీంచే తుడుచుకుంటూ పోతావు. ఇదాయనకు ఏమాత్రం ఇష్టం ఉండదని నీకిదివరకు ఎన్నోసార్లు చెప్పాను. అయినా నీ ధోరణి నీదే. నా మాట అసలు పట్టించుకోవు. అలా నీ ఇష్టం వచ్చినట్లు నీవు చేయదల్చుకుంటే ఇంక నువ్వు పనిలోకి రానవసరంలేదు. వేరే ఇల్లు చూసుకో. నాక్కూడా పనిమనిషి దొరక్కపోదు" అంటూ ఆమె ఆలస్యంగా రావడానికిగల కారణం తెలుసుకోకుండానే ఆమెమీద విరుచుకుపడింది అనసూయ.

"చేసే టైముండదుగానీ పది ఇళ్లల్లో మాత్రం పనికి ఒప్పేసుకుంటారు" అనసూయ గొణుగుతూనే వుంది. పనిమనిషి మాత్రం మౌనంగా తన పని చేసుకుంటూపోతూనే వుంది. మధ్యమధ్యలో మాత్రం ముక్కును ఎగపీలుస్తోంది.

ఆమె మౌనం అనసూయకు మరింత కోపాన్ని తెప్పించింది.

"ఏంటి నేనింతలా వాగుతుంటే సమాధానమివ్వవేంటి? ఎందుకు ఆలస్యంగా వచ్చావు?" రెట్టించి అడిగింది.

"ఏం చెప్పమంటారమ్మా. ఆలస్యమైపోనాది. రేపటినుండి పెందరాళే వచ్చేత్తానమ్మగారు. మీకు తెలుసుకదమ్మగారు మా అన్నయ్య ఈమధ్యన ఇంట్లోంచి వెళ్లిపోయాడని. ఆ బాధలోనే ఇంకా ఉన్నామమ్మగారు" అంటూ ఎంతో దీనంగా చెప్పింది. అనసూయ మాత్రం తన మాటను ఖాతరు చేయడంలేదన్న అహంతో మరికొంచెం ముందుకెళ్లింది.

"మీకసలు విశ్వాసం ఉండదు. అవసరానికి నీకు అప్పుడప్పుడు డబ్బులిస్తున్నాను. అలాగే నువ్వు పెంచమన్న వెంటనే జీతం కూడా పెంచడంతో నీకు లోకువైపోయింది" అంటూ ఆమెమీద ఎగిరిపడింది.

ఇదంతా తన గదిలో గడ్డం గీసుకుంటూ వింటున్నాడు గోపాలరావు.

***

అతను ఆమెకు ఎన్నోసార్లు చెప్పాడు, 'పాపం వాళ్ళు పేదవాళ్లు. రెక్కాడితేగానీ డొక్కాడదు. వాళ్లకుండే కష్టాలు వాళ్లకుంటాయి. చేతనైతే వాళ్లకు సహాయపడాలిగానీ ఇలా చీటికీమాటికీ వాళ్లని పన్లోంచి తీసేస్తానని బెదిరించకూడదు' అని.

"మీకు తెలియదు మీరూరుకోండి. వాళ్లని అప్పుడప్పుడు ఇలా బెదిరించకపోతే నెత్తెక్కి కూర్చుంటారని పక్కింటి సుజాతగారు చెప్పారు" అంటూ అసలు రహస్యం బైటపెట్టింది.

"అంటే వాళ్లమీద ఎప్పుడూ అజమాయిషీ చేస్తుండాలని నీకు ఎవరో చెప్తే చేస్తున్నావన్న మాట. నీకంటూ ఒక సొంత అభిప్రాయంలేదా?" అని అడిగాడు.

"ఆమె పని నచ్చబట్టేకదా ఇన్నాళ్లనుండి ఆమె చేత పనులు చేయించుకుంటున్నాను. ఎవరో ఏదో చెప్పారని వివేకం లేకుండా ఇలా ఆమెను దెబ్బలాడడం ఏమీ బాగోలేదు. తోటి ఆడదన్న ఆలోచన కూడా లేకుండా ప్రవర్తిస్తున్నావు" నచ్చచెబుతున్నాననుకున్నా కొంచెం కోపంగానే చెప్పాడు.

"ఏంటి పనిమనిషిని అంత వెనకేసుకొస్తున్నారు. అయినా మీరు మా విషయంలో జోక్యం చేసుకోకుండా ఉంటే మంచిది" అంటూ నిక్కచ్చిగా చెప్పింది.

ఇంక ఎంత చెప్పినా ఆమె వినేలా లేదని గోపాలరావు నోరుమూసుకున్నాడు. అదే విషయం గురించి ఆలోచిస్తున్న గోపాలరావుకి ఈసారి ఆశ్చర్యంగా పనిమనిషి గొంతు వినిపించింది.

"ఏంటమ్మా ఊరుకుంటుంటే తెగ ఇదైపోతున్నారు. మీకు అంతగా ఇష్టం లేకపోతే వేరే ఎవర్నయినా చూసుకోండి. ఇలా మీ సూటిపోటీ

మాటలు పడుతూ చేయాల్సిన అవసరం నాకు లేదు. నాకు వేరే చోట పని దొరక్కపోదు. ఏదో ఇంతకాలం నుంచి మీ ఇంట్లో పని చేస్తున్నానుక దాని ఇంతసేపు ఊరుకున్నాను'' అంటూ ఎదురు సమాధానమిచ్చింది.

ఇలా తిరగబడుతుందని ఊహించని అనసూయ కోపం నషాలానికంటింది. ఏం మాట్లాడుతున్నానోనన్న ఇంగితం కూడా లేకుండా ఆమెను నోటికొచ్చినట్టు తిడుతోంది.


“నువ్వు కాకపోతే నాకు వేరే పనిమనిషి దొరకదనుకున్నావా? అలా అనుకుంటే నువ్వు తక్షణమే పని మానేయవచ్చు. నీ ఇష్టం వచ్చిన పని చేసుకో'' అంటూ కొంచెం గట్టిగానే చెప్పింది.

ఆరోజు పని ముగించుకుని పనిమనిషి వెళ్లిపోయింది.


***

పనిమనిషి వెళ్లిపోయిన తరువాత అనసూయకు నచ్చచెప్పడానికి మరొక్కసారి ప్రయత్నం చేసాడు గోపాలరావు.

“చూడు అనసూయ! ఈ రోజుల్లో పనిమనిషి దొరకడం ఎంత కష్టమో నీకు తెలుసు. అంతెందుకు నీకొక మంచి పనిమనిషిని కుదిర్చి పెట్టమని నువ్వు ఎంతమందికి చెప్పావు. నీకు పనిమనిషిలే దొరక్కపోరు. కానీ వాళ్ళు ఎటువంటి వాళ్లో, వాళ్ల గొంతెమ్మ కోర్కెలు నువ్వు తీర్చగలవా? నీకు తెలుసు ఈ పనిమనిషి ఎంతో నమ్మకంగా ఏమాత్రం దొంగబుద్ధులు లేకుండా ఇన్నాళ్లుగా పనిచేస్తోంది. ఈమధ్యనే వాళ్లన్నయ్య ఇంట్లోంచి వెళ్లిపోయాడని, అందుకే ఆమె మనసేం బాగోలేదని నీకు తెలుసు. నువ్వు కూడా ఆమెను కొంచెం అర్థం చేసుకుని వుంటే బాగుండేది. ఇంకో విషయం అనసూయ... నీకంటే పనిమనిషి దొరకడానికి టైము పట్టవచ్చుగానీ వాళ్లకు మాత్రం ఇప్పటికిప్పుడు ఇంకో ఇంట్లో పని దొరుకుతుంది. ఎందుకంటే వాళ్లకి తెలుసు ఈనాటి ఆడవాళ్ళు ఎంత సుకుమారులో.



డబ్బులు పడేస్తే పనిచేస్తారని వాళ్లు చేసుకోవాల్సిన చిన్న చిన్న పనులకుకూడా తమ మీదే ఆధారపడుతున్నారని. దీనివల్ల రెండు నష్టాలు...ఒకటి డబ్బు ఖర్చు, రెండు శరీరానికి తగినంత వ్యాయామం లేకుండాపోయి లేనిపోని రోగాలు తెచ్చుకుంటున్నారు. అంతెందుకు ఈ పనిమనుషులు మన అమ్మావాళ్ల కాలంలో కూడా ఉన్నారు. అయితే అతి తక్కువమంది ఇంట్లోనే. చాలామటుకు ఆడవాళ్ళు వాళ్లవాళ్ల పనులు వారే చేసుకునే వారు. చాదస్తంవల్ల, ఆచారంవల్ల కావచ్చును. అందుకే వాళ్లంత ఆరోగ్యవంతంగా ఉండేవారు. ఈ రోజుల్లోనే అంట్లు తోమడానికి ఒకరు, బట్టలుతకడానికి ఒకరు. వీలైతే వంట వండడానికి ఒకరు. ఇలా అయితే బద్ధకం కాక మరి ఏమి వస్తుంది? ఎందుకొచ్చినవివన్నీ? ఎవరి పనులు వారు చేసుకుంటే ఎంతో హాయికదా. అలా అని పనిమనిషిని మానిపించేయమని నా ఉద్దేశ్యంకాదు. నీకూ అన్ని పనులు చేయడం వీలవదు. సమయం కూడా సరిపోదు. ఇంకొక ముఖ్యమైన విషయం అనసూయ... ఇప్పుడు నువ్వు కొత్త పనిమనిషిని పెడితే ఆ వచ్చేది ఇప్పుడు ఈ పాత పనిమనిషి చేస్తున్న జీతానికి మాత్రం రాదు. కనీసం నువ్వు నెలకు ఒక వంద రూపాయలైనా పెంచాలి. అంటే ఏడాదికి పన్నెండువందల రూపాయలు. ఒక్కసారి ఆలోచించు'' ఎంతో అనునయంగా తన మనసులోని అభిప్రాయాన్ని ఆమెకు తెలిపాడు.



ఎంత చెప్పినా ఆమె వినే స్థితిలోలేదు.

"ఏంలేని దానికే అంత పొగరైతే నాకింకెంత ఉండాలి? అయినా వాళ్ల జాతే అంత ఎంత పెట్టినా విశ్వాసంలేని జాతి. మీకు తెలుసుకదా దానికి ఇంచు మించు ప్రతిరోజూ టీ ఇస్తాను, అలాగే ఉదయాన్నే తినడానికి ఏదో ఒకటి ఇస్తున్నానుకదా"

'నిజమే. రాత్రి తాము తినగా మిగిలిపోయినది ఏమైనా వుంటే ఇస్తుంది' పైకి అనలేక మనసులోనే అనుకున్నాడు.

"అలాగే దానికి ఏదో ఒక విధంగా సంవత్సరానికి ఒక పాత చీర, ఒక కొత్త చీర ఇస్తున్నాను. మధ్యమధ్యలో అది ఇంట్లోకి ఫలానా సామాను కొనుక్కుంటాను, డబ్బు సర్దుబాటు చేయమంటే అది కూడా చేస్తున్నాను. దానికేమాత్రమైనా విశ్వాసముందా?" అంటూ ఎదురు ప్రశ్న వేసింది.

ఇంక ఈ విషయంలో ఆమెతో వాదించే ఓపికలేక, వాదించినా ప్రయోజనం ఉండదని నిట్టూర్పు విడిచి టైమవడంతో ఆఫీసుకు వెళ్లిపోయాడు గోపాలరావు.

***

భర్త ఆఫీసుకు వెళ్లిన తరువాత గోపాలరావు చెప్పిన విషయం గురించి ఆలోచించసాగింది. ఆమెలో అంతర్మథనం ప్రారంభమైంది. ఆయన చెప్పినది కూడా నిజమే. ఇప్పుడు కొత్త పనిమనిషిని పెట్టుకోవడం అంటే ఆయన జేబుకి అదనపు భారాన్ని పెంచడం మినహా మరేమీకాదు.

పిల్లల కాన్వెంటు చదువులు, వాళ్ల ట్యూషన్ల నిమిత్తం ఇప్పటికే చాలా డబ్బులు ఖర్చవుతున్నాయి. తమలాంటి మిడిల్ క్లాస్ వాళ్లకి నెలకి వంద రూపాయల అదనపు ఖర్చు అంటే చాలా ఎక్కువే. భర్త గోపాలరావు చెప్పింది నిజమే. ఎంత పనిమనిషైతే మాత్రం తను అంత ఈసడింపుగా మాట్లాడకుండా ఉండవలసింది. ఆ క్షణంలో ఒళ్ళు తెలియని ఆవేశంలో నోటికి వచ్చినట్లు మాట్లాడింది. అన్ని పనులు చేసుకోవడం తనకి కష్టంగానే వుంది. పాత పనిమనిషే కనుక మరలా వచ్చి తప్పైపోయింది అని చెప్తే ఎంతో బాగుండునని అనుకుంటోంది. ఎలా ఆలోచించినా ఆమె అహాన్ని మాత్రం సంతృప్తిపరచలేకపోతోంది.

***

గొడవ జరిగి ఇప్పటికి మూడురోజులైంది. ఆనాటి నుండి ఈనాటివరకూ పాత పనిమనిషి ఆచూకీ తెలియలేదు.

అనసూయే అన్ని పనులు అది రానంత మాత్రాన నేను చేసుకోలేనా అనుకుంటోంది.

"చూడండి ఈ రోజు గిన్నెలు ఎంత తళతళా మెరిసిపోతున్నాయో, అది ఏనాడైనా ఇలా తోమిందా? వాళ్లయితే ఇంత సబ్బు రాసేస్తారుగానీ పూర్తిగా వదిలేలా తోమరు" అంటూ తన గొప్పలు తానే చెప్పుకుంటోంది.

మర్నాడు అనసూయ అంట్లు తోముతుండగా వీధి గుమ్మంలోంచి ఎవరో అమ్మగారూ అని పిలిచినట్లయింది. ఎవరా అని తలుపు తీసి చూస్తే ఇంచు మించు ఒక ఇరవై ఏళ్లలోపు అమ్మాయి గుమ్మం దగ్గర నిల్చొని ఉంది. ఎవరు కావాలని అడిగితే 'అనసూయమ్మగారు ఉన్నారాండీ' అంటూ తలుపు తెరిచిన నన్ను అడిగింది. "ఉంది పిలుస్తానుండు" అంటూ గోపాలరావు లోపలికి వెళ్లి అనసూయని పంపించాడు.

ఎప్పుడూ చూడని ఆ అమ్మాయిని పరికించి చూస్తున్న అనసూయతో "అమ్మగారూ! మీకు పనిమనిషి కావాలటగదండీ. ప్రక్కింటి సుజాతగారు నన్ను పంపించారండీ" అంటూ తను వచ్చిన వైనం చెప్పింది.

మనిషి చూస్తే చాలా చక్కగా, ఎర్రగా ఉంది. ఇదేం చేస్తుంది మనసులో అనుకుంది అనసూయ. అయినా పైకి మాత్రం నవ్వుతూ "ఓహో సుజాత గారు పంపించారా? లోపలకి రా" అంటూ ఎంతో ఆనందంగా లోపలకు ఆ అమ్మాయిని తీసుకువెళ్లింది.

"ఊ...ఇప్పుడు చెప్పు. రెండు పూటలా అంట్లు తోమి, గదులు తుడవడానికి ఏమివ్వమంటావు?" అని అడిగింది అనసూయ.

"అన్నిటికీ కలిపి ఐదువందలు ఇవ్వండి. అలాగే రెండుపూటలా టీ కూడా ఇవ్వాలి. అలాగే ఆదివారాలు సాయంత్రాలు మాత్రం తాను రానని, అలాగే ప్రతి ఆరునెలలకో పాతచీరా, సంవత్సరానికో కొత్త చీరా ఇవ్వాలి"

"అయిపోయాయా నీ షరతులు? ఇంకా ఏమైనా ఉన్నాయా?" చిరాగ్గా అడిగింది అనసూయ.

"నేను నా పాత పనిమనిషికి మూడువందలు ఇచ్చేదాన్ని. నీకు కూడా అలాగే ఇస్తాను. ఇంక టీ టిఫిన్లు అంటావా నాకు వీలున్నప్పుడు ఇస్తాను. ఇష్టమైతే చేయి. లేకుంటే లేదు" అని ఖచ్చితంగా చెప్పింది.

"నాలుగువందలకు తక్కువైతే తనకు కుదరదని" నిక్కచ్చిగా చెప్పింది


## అంటార్కిటికాలో చెట్లు!

భూ వాతావరణం వేడెక్కిపోవడంవల్ల అంటార్కిటికాలోని మంచు క్రమక్రమంగా కరిగిపోతోందని, వందేళ్లల్లో అక్కడ నేల బయటపడి చెట్లు పెరగవచ్చునని శాస్త్రజ్ఞులు అంటున్నారు. 4 కోట్ల సంవత్సరాల క్రితం అక్కడి వాతావరణం వేడిగానే వుండి, చెట్లు, మొక్కలు, గుబుర్లు ఉండేవట!

## ఉద్యోగుల నిర్లక్ష్యం

ఇటీవల ఢిల్లీలో కరెంట్ సమస్య ఎక్కువైంది. తూర్పు ఢిల్లీలోని గోకుల్‌పురీలో గంటల తరబడీ పవర్ షెడింగ్ జరిగితే జనాలు కరెంట్ ఆఫీసుకి ఫోన్లు చేస్తే అవి పలకలేదు. కొందరు వ్యక్తిగతంగా మొర పెట్టుకుందామని ఆ ఆఫీసుకు వస్తే అక్కడ ఫోన్ల రిసీవర్లన్నీ ఆఫ్‌లో ఉన్నాయి. తమకు కరెంటు లేకపోయినా యుపిఎస్‌తో నడిచే కంప్యూటర్ మీద చక్కగా బూతు సినిమాలు చూస్తున్న ఉద్యోగులు కనిపించారు. దాంతో వళ్ళు మండిన జనాలు పోలీసు రిపోర్టు ఇచ్చి వాళ్లను అరెస్టు చేయించడం, పై అధికారులకు ఆ సంగతి తెలిసి వాళ్లను సస్పెండ్ చేయడం వేరే కథ. ప్రజల డబ్బుతో జీతాలు పుచ్చుకుంటూ ఉద్యోగధర్మం నిర్వర్తించవలసిన వీళ్లని ఏం చేయాలి? ఇలాంటి ఉద్యోగులుంటే ఆ సంస్థ ఏం బాగు పడుతుంది?

-విమలారామం



కొత్త పనిమనిషి కొంచెంసేపు బేరసారాలైన తరువాత నాలుగువందలకు ఒప్పుకుంది అనసూయ.

"ఇదిగో చూడు పని మాత్రం చాలా శుభ్రంగా ఉండాలి. అంతేగానీ నీ ఇష్టం వచ్చినట్లు చేస్తే నాకు కుదరదు" అని చెప్పింది.

"సరేనమ్మా. రేపు మా అన్నయ్య పెళ్లి అవగానే వచ్చేస్తాను" అని చెప్పి వెళ్లిపోయింది.

కొత్త పనిమనిషి కుదిరినందుకు అనసూయకు మాత్రం చాలా ఆనందంగా ఉంది.

***

కొత్త పనిమనిషి రాక కోసం ఎదురుచూస్తూ అనసూయ తన ఇంటి పనులు చేసుకోసాగింది. చెప్పిన ప్రకారమే రెండురోజుల తరువాత కొత్త పని మనిషి వచ్చి ఇంటి పనులు చేయడం ప్రారంభించింది.

మొదటిరోజే ఆమె పని అనసూయకు నచ్చలేదు. అన్ని పనులు ఎంతో తొందర తొందరగా అయిందనిపించి టీ పెట్టియ్యమని డిమాండ్ చేసింది. అసలే దాని పని నచ్చని అనసూయ అది అలా అడగడంతో "నీకు ముందరే చెప్పాను. నాకు ఎప్పుడు వీలైతే అప్పుడు నీకు టీ ఇస్తానని. అయినా ఇప్పుడు అయ్యగారికి వంట చేస్తున్నాను. పొయ్యి ఖాళీగా లేదు" అని చెప్పింది.

దాంతో కొత్త పనిమనిషి ఎంతో విసురుగా అక్కడినుండి వెళ్లిపోయింది.

"అయ్యో...అయ్యో చూసారాండీ దీని పొగరు. తినడానికి సరిగ్గా తిండి ఉండదుగానీ పొగర్లకేం లోటులేదు. దీంతో అసలు పనెలాగండీ చేయించుకో వడం" అంటూ భర్త గోపాలరావుతో అంది.

"ఏముంది ఏరి కోరి తెచ్చుకున్నావుగా అనుభవించు" కొంచెం వ్యంగ్యం గానే అన్నాడు.

కొత్త పనిమనిషి సాయంత్రం కావాలనే లేటుగా వచ్చింది. అయితే ఆమెను ఏమీ అనలేదు అనసూయ. పనమ్మాయి పనిచేస్తుందన్న మాటేగానీ మధ్యమ ధ్యల్లో ఏదో గొణుక్కుంటోంది.

అది అనసూయకు సుతారామూ ఇష్టంలేదు. అదే విషయాన్ని రాత్రి తన భర్త గోపాలరావుతో అంది.

"అసలీ పనిమనిషి ఏమీ బాగాచేయడంలేదండీ. ఇంచక్కా మన పాత పని మనిషి మరలా వస్తే ఎంత బావుంటుందో కదండీ" అంటూ గోపాలరావు ముఖంలోకి చూసింది.

ఆమెలో వచ్చిన మార్పుకి ఆశ్చర్యపోయాడు గోపాలరావు. 'ఒక విధంగా ఇదీ మంచిదే. ముందు ముందు అనసూయ అయినదానికీ కానిదానికీ అనవ సరంగా పనిమనుషులమీద నోరు పారేసుకోదు' అనుకున్నాడు మనసులో.

"తే అనసూయా! మన పాత పనిమనిషి వస్తే మరలా పనిలోకి రాని స్తావా?" అని అమాయకంగా అడిగాడు.

"భలేవారండీ! అంత నమ్మకంగా పనిచేసే దానిని ఎలా వదులుతాననుకు న్నారు?" అంటూ సమాధానమిచ్చింది.

"ఐతే నీకో శుభవార్తోయ్. ఈరోజు సాయంకాలం మన పాత పనిమనిషి మా ఆఫీసు దగ్గర కనబడింది. వాళ్ల అన్నయ్య తిరిగి ఇంటికి వచ్చేసాడుట. కనుక ఇంకేమీ ఇబ్బంది లేదనీ, అమ్మగారు ఒప్పుకుంటే యధాప్రకారమే రేపటి నుండి వస్తానని చెప్పమంది" చెప్పాడు.

"సరే మీరేమన్నారు?" అని అడిగింది అనసూయ.

"ఏమంటాను? అమ్మగారు వేరొక పనిమనిషిని కుదుర్చేసుకున్నారు. అయినా అమ్మగార్ని ఒకసారి కలవమని చెప్పాను. ఏం ఏమైనా తప్పు చేసా నంటావా?" నవ్వుతూ అన్నాడు అనసూయతో.

***

మర్నాడు ఉదయం అతను లేచేసరికి వంటింట్లో పాత పనిమనిషి గిన్నెలు తోముతూ కనిపించి అతన్ని ఆశ్చర్య పరిచింది. అంతకన్నా ఆశ్చర్యపోయే విషయం...అంతకుముందేమీ జరగనట్టు అనసూయా, పాత పనిమనిషి ఎంతో నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

'అమ్మో! ఈ ఆడవాళ్లను అర్థం చేసుకోవడం బ్రహ్మ తరమే కాలేదు. మాన వమాత్రుణ్ణి నేనెంత' అనుకున్నాడు. అలా ఆశ్చర్యంలో మునిగివున్న గోపాల రావు "ఏవండీ కాఫీ" అని అనసూయ పిలిచేసరికి మరలా ఈలోకంలోకి వచ్చాడు.

అనసూయ అందించిన వేడి వేడి కాఫీని పరధ్యానంలో తాగడంతో అతని నాలిక చురుక్కుమంది. ఏమైతేనేం పాత పనిమనిషి తిరిగొచ్చి తమ ఇంటి ఖర్చు పెరగకుండా కాపాడినందుకు ఆమెకు మనసులోనే కృతజ్ఞతలు చెప్పు కుంటూ కాఫీ రుచిని ఆస్వాదిస్తూ ఆనందంగా ఆ రోజు పేపరుని చదవసా గాడు గోపాలరావు.

★



## విజయ రహస్యం

ఏ ప్రొడక్ట్ సక్సెస్‌కైనా ఓ ఫార్ములా ఉంటుంది. ఇక సినిమాల విషయా నికొస్తే ఇక ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందాలభామ లారాదత్తా సిని మాల సక్సెస్‌కి కొన్ని ఫార్ములాల్ని ప్రవచిస్తోంది. ఏ చిత్రమైనా హిట్ కావా లంటే ఏవో కొన్ని అంశాలు దోహదం చేస్తాయి. ఆ అంశాలేమిటో తెలిస్తే ఇక ఆ సినిమాలు హిట్ మంత్రం పఠిస్తాయి. మంచి దర్శకుడు, జనాన్ని ఉర్రూతలూగించే సంగీతమే నేను చెప్పే సక్సెస్ ఫార్ములా అంటోంది లారాదత్తా.

